

పాఠకులకు,
ప్రకటన కర్తలకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
వినాయక
చవితి పర్వదిన
శుభాకాంక్షలు



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 27 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 4








### ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి
- వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం
- టేకులపల్లిలోని మహిళా ప్రాంగణంను సందర్శించి, టైలరింగ్, కంప్యూటర్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్, డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రక్రియ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకుల పల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు.మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు,ఉపాధి శిక్షణ టైలరింగ్,మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ ,టైపింగ్ ,ట్యాలీ,అకౌంటింగ్ , కంప్యూటర్ , డీసీఏ , డీటీపీ, డ్రైవింగ్, బ్యూటిషీయన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్దతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్


మిగతా 2 లో...




### వినాయక నవరాత్రి ఉత్సావాలకు

# పటిష్టమైన బందోబస్త్

- చోరీ కేసుల ఛేదనలో పురోగతి
- త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం మత్తులో వాహనాలు నడుపుతే కేసులు నమోదు
- పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** వినాయక నవరాత్రి ఉత్సావాల సందర్భంగా ప్రజా భద్రతతో పాటు ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా అధికారులందరు సమష్టిగా కృషిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు.పోలీస్ కాన్ఫిరెన్స్ హాలో మంగళవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేశ్ విగ్రహాల ప్రతిష్ఠాపన మొదలు నిమజ్జనోత్సవం వరకు


మిగతా 2 లో...


## ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

# వినాయక మట్టి విగ్రహాల పంపిణీ






2 లో...





నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

సత్తుపల్లి ఎమ్మెల్యే
మట్టా రాగమయి.



2 లో..

## వినాయక నవరాత్రి ఉత్సావాలకు పటిష్టమైన బందోబస్త్



(మొదటి పేజీ తరువాయి... )

ఎక్కడ కూడా చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా ఉత్సవాల్లో భక్తులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలకగకుండా విధిగా మండపాలను సందర్శించి నియమ నిబంధనలు పాటించేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడానికి సన్నద్ధమై ఉండాలని అన్నారు. విజుబుల్ పోలీసింగ్ కు తగిన ప్రాధాన్యతను ఇవ్వడంతో రాత్రివేళ్లలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై డివిజన్ స్థాయి అధికారులు విధిగా సమీక్షించాలని , ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం అలవారుచుకోవాలని పోలీసు అధికారలకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో నేరాల రేటు విశ్లేషణ, శిక్ష విధించే రేట్లను పెంచడం వంటి విషయాలపై అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మహిళలపై, చిన్నారులపై జరిగే నేరాలు, మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ప్రధాన చోరీ కేసుల దర్యాప్తులో పురోగతి,మహిళలు,పిల్లలపై జరిగిన నేరాలు,వ్యవస్థీకృత నేర ముఠాలు మరియు మాదకద్రవ్యాల సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆన్నారు.రహదారుల్లో త్రిబుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్ తో పాటు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులను నమోదు చేసి న్యాయస్థానంలో శిక్షలు పడేలా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా&అర్డర్ ప్రసాద్ రావు,ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి,రహేమన్, రఘు, సాంబరాజు, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.

- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి.



**సత్తుపల్లి ఆగస్టు26(ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలోని ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. బుధవారం వినాయక పర్వదిన సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల చెడును వినాయకుడు తొలగించాలని, గ్రామ గ్రామాన వెలిసిన వినాయక మండపాలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందజేస్తుందని, వినాయక మండప నిర్వహకులు జాగ్రత్తతో,భక్తిశ్రద్ధలతో పూజలు చేసి సకల ఐష్టైశ్వర్యాలు పొందాలని, ఏడాదంతా ఆ వినాయకుడు ఆశీస్సులు ప్రజలపై మెండుగా,అభివృద్ధిలో సమృద్ధిగా కలగజేయాలని భగవంతుని ఆకాంక్షిస్తున్నాము. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించి,పర్యావరణాన్ని కాపాడాలని, పరమ పవిత్రమైన వినాయక చవితి శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలందరికీ తెలియజేశారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి





(మొదటి పేజీ తరువాయి... )

అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.నర్సింగ్, కంప్యూటర్ విద్య,టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు.వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని,వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు.ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150కోట్ల వరకు గరిష్ఠంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు.నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని,రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని,కస్టమర్లలో నమ్మకం కలిగించాలని,వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత,సిబ్బంది సరస్వతి,స్పందన,మల్లిక,విజయ్ కుమార్, సుధీర్,సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు,శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.

## ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో, ఈ సంవత్సరం వినాయక చవితిని పొల్యూషన్ రహితంగా మరియు ఎకో ఫ్రెండ్లీ వాతావరణంలో జరుపుకోవాలని ప్రత్యేక చర్యలు చేపట్టబడ్డాయి.ఆగస్టు 25 మరియు 26 తేదీలలో నగర వ్యాప్తంగా మొత్తం 8,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ నీరజ 25వ తేదీన ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించారు.పౌరుల సౌకర్యం కోసం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాలుగు స్టాళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఓల్డ్ బస్టాండ్,పటేల్ స్టేడియం,కొత్త మున్సిపల్ ఆఫీస్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్,అదనంగా, ఖమ్మం నగరంలోని 60 డివిజన్లకు ప్రతీ డివిజన్‌కి 100 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం ద్వారా ప్రతి కుటుంబం పర్యావరణహితంగా పండుగ జరుపుకునేలా చర్యలు తీసుకున్నారు.ఈ వినూత్న కార్యక్రమం ద్వారా పౌరులు ప్రకృతికి హాని కలగకుండా పవిత్రమైన వాతావరణంలో వినాయక చవితిని జరుపుకోవడానికి అవకాశం కలిగింది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ తీసుకున్న ఈ నిర్ణయం పర్యావరణ పరిరక్షణలో ఒక మైలురాయిగా నిలవనుందని అన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

- త్రివేణిలో మదర్ తెరిసా జయంతి
- మదర్ తెరిసా జయంతి సందర్భంగా ఛారిటీ కార్యక్రమాలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం స్థానిక మిషనరీస్ ఆఫ్ చారిటీస్ స్థాపించి దీనులకు సేవ చేసిన భారతరత్న మదర్ తెరిసా జయంతి సందర్భంగా త్రివేణి పాఠశాలలో విద్యార్థులు తెచ్చిన పళ్ళు ,బ్రెడ్,బిస్కెట్స్ మొదలైన వాటన్నిటిని ఒకచోట చేర్చి ఖమ్మం నగరంలో గల వివిధ అనాథ శరణాలయాలకు వృద్ధాశ్రమాలకు పంపించడం జరిగింది. ఇక్కడ విద్యార్థుల ద్వారా సేకరించబడిన పండ్లు ఇతర ఆహార పదార్థాలను వృద్ధులకు పంపిణీ చేశారు.పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ చెప్పే మాటలు కంటే చేసే పనుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సాయం చేయాలనేటువంటి మాటలతో కాక చేతలలో దానిని చూపించాలని విద్యార్థులు మానవ సేవను అలవాటు చేసుకున్నట్లయితే అది మాధవ సేవ అని అన్నారు.ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలని దీనుల పట్ల జాలి దయ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చారిటీలో భాగంగా జై జవాన్ జై కిసాన్ కార్యక్రమానికి గవర్నర్ కి ఒక లక్ష రూపాయలు విరాళం అందచేసిన విషయం గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు గారు పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తెలుగు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

- పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక విశ్వాసనామ సంవత్సరం బుధవారం తెలుగు ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో నేటి నుండి తొమ్మిది రోజుల పాటు గణపతి నవరాత్రులు పూజలు జరుపుకునే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరికీ ఉదయం వాకింగ్ పూర్తి అయిన అనంతరం వినూత్నంగా పెవిలియన్ గ్రౌండ్ ఎదుట వినాయక ప్రతిమతో వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.వేద పండితులు చెబుతున్న దాని ప్రకారం ఈ ఏడాది వినాయక చవితి పండుగ చాలా ప్రత్యేకమైనదని. ఈ ఏడాది ఆగస్టు 27 బుధవారం వినాయక చవితి పండుగ జరుపుకుంటారని తెలియజేశారు. వినాయక చవితి రోజు అత్యంత అరుదైన ఘట్టం కూడా ఉందని అది గణేష్ చతుర్థి పండుగ రోజే సర్వార్థ సిద్ధి యోగం,రవి యోగం, ప్రీతి యోగం,ఇంద్ర యోగం, బ్రహ్మ యోగం ఇలా ఐదు అరుదైన, విశేషమైన యోగాలు ఏర్పడనున్నాయన్నారు. ఈ యోగాల ప్రభావం వల్ల అందరికీ సకల శుభాలు కలగాలని వేడుకున్నారు. మనలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సిరిసంపదలతో, శ్రేయస్సుతో కూడిన జీవితాన్ని గడపాలని కోరుకున్నారు. గణేష్ చతుర్థి రోజున మనస్ఫూర్తిగా పూజించడం ద్వారా లక్ష్యాలను చేరుకోవడానికి కృషి, సంకల్పం పెరుగుతుందని తెలిపారు.గణేశుడిని పూజించడం కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ అదృష్టంగా భావిస్తారని కొనియాడారు. వినాయకుడి ఏనుగు తల జ్ఞానానికి ప్రతీక.కాబట్టి గణపతిని భక్తితో పూజిస్తే జ్ఞానం లభిస్తుందని. మనం ఏదైనా పని చేసేటప్పుడు సరైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని.వినాయకుడిని విఘ్నహర్త అని కూడా పిలుస్తారని. గణనాథుడిని పూర్తి విశ్వాసంతో పూజించడం వల్ల సరైన మార్గంలో నడిచేలా మార్గనిర్దేశం చేస్తాడని.కష్టాలను, భయాలను,అడ్డంకులను అధిగమించే ధైర్యాన్ని, శక్తియుక్తులను కలుగజేస్తాడని ప్రజల ఆత్మవిశ్వాసమన్నారు. గణనాథుడిని ఎవరైతే శ్రద్ధతో, అంకితభావంతో పూజిస్తారో వారి ఆత్మ శుద్ధి కలుగుతుందని బలంగా నమ్ముతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు,రావూరి శ్రీనివాస్,గంగారపు వీరభద్రం, పాటి శ్రీనివాస్, గోళ్ళ రాంబాబు,తాళ్ళూరి సత్యనారాయణ,నెల్లూరి అత్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ సూచన మేరకు 24వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు . 45 రోజుల లోపు ఇంటి నిర్మాణము పనిని మొదలు పెట్టి సంవత్సరములోపు ఇంటిని పూర్తి చేసుకోవలని , ఇంటి నిర్మాణము 400 చదరపు అడుగుల విస్తీర్ణము తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఆర్ సి సి స్లాబుతో నిర్మించుకోవాలని , రెండు గదులతో పాటు వంట గది ,మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించవలని , తదుపరి లబ్దిదారుడు అనర్హతగా తేలినా ,నిభందనలకు విరుద్ధముగా ఇల్లు నిర్మించినట్టు తేలినా ఇంటి మంజూరును రద్దు చేస్తూ , అప్పటి వరకు చెల్లించిన బిల్లుల మొత్తము ఆర్ ఆర్ చట్ట ప్రకారము తిరిగి వసూలు చేయబడును అని , ఇంటి నిర్మాణమునకు మంజురైన రూ.5,00,000 లకు ఈ క్రింద చూపబడిన నిర్మాణ దశలలో లబ్దిదారునకు బిల్లులు చెల్లింపులు చేయబడును . మొదటి బిల్లు బేస్మెంట్ నిర్మించిన తర్వాత 1,00,000,రెండవ బిల్లు గోడలు కట్టిన తర్వాత 1,00,000 మూడవ బిల్లు స్లాబు వేసిన తర్వాత 2,00,000 చివరి బిల్లు ఇంటి నిర్మాణము పూర్తి అయిన తర్వాత 1,00,000 మరుగుదొడ్డి, ప్లాస్టరింగ్,తలుపులు అమర్చిన తర్వాత వస్తాయని సూచించారు .ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నీరీష , డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## త్రివేణిలో మహాగణపతికి మహా నీరాజనం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వివిధ రూపాలలో పర్యావరణహిత వినాయక విగ్రహాలను తయారుచేసి విగ్రహాలకు శాస్త్రోచిత పూజలను నిర్వహించి విద్యార్థులకు ప్రసాదాలను పంచడం జరిగింది. విద్యార్థులకు ఎకో ఫ్రెండ్లీ గణేశ విశిష్టతను తెలిపేలా కరపత్రం ను పంచారు.తల్లిదండ్రులకు ప్రత్యేకంగా ఎకో ఫ్రెండ్లీ గణేశ కాంపిటీషన్ ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆరాధన అంటే విఘ్నేశ్వరుని రూపంలోని ప్రత్యేకతలు అర్థం చేసుకొని మానవులు దానికి అనుగుణంగా జీవనము కొనసాగించాలని తెలియజేస్తూ విగ్నేశ్వరుని రూపంలో ఏనుగు తల బుద్ధి బలానికి పెద్ద బొజ్జ సృష్టి యోగ రహస్యాలు కలిగిన స్థానం చిన్ని కన్నులు తీక్షణమైన దృష్టికి పెద్ద చెవులు చక్కని మాటలు వినడానికి నాలుగు భుజాలు చతుర్విధ పురుషార్థాల సాధనకు మూషిక వాహనం కోరికలను అదుపులో ఉంచుకోవడానికి చిహ్నాలు అని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల భక్తికి బుద్ధి బలానికి అద్భుతమైన కార్యశక్తికి విగ్నేశ్వరుడు చిహ్నమని వినాయక నవరాత్రులు అంటే కేవలం ఉత్సవం కాదని అది మానవ జీవనానికి పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణేశుని స్మరిస్తూ భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ మరియు నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 46వ డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ ఇళ్లలో పూజించే మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.అందరూ భక్తిశ్రద్ధలతో గణేష్ పండుగను నిర్వహించుకోవాలని,ఆ విగ్నేశ్వరుడు ప్రజలందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లాడలో ఎరువుల నిల్వలను పరిశీలించిన జేడీఏ పుల్లయ్య, ఏవో తాజుద్దీన్




**తల్లాడ, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండల పరిధిలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ తో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యూరియా, ఇతర ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను , స్టాక్ బోర్డులను, అమ్మకాలకు సంబంధించిన బిల్ బుక్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరలకే ఎరువుల విక్రయాలు జరపాలని సూచించారు. ఎరువుల చట్టం ప్రకారంగా రిజిస్టర్స్ నిర్వహించాలనీ, లెనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడవద్దని, ప్రతి ఒక్కరికి యూరియా అందిస్తామని పేర్కొన్నారు.

## సూర్య సక్సెస్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సూర్య సక్సెస్ హై స్కూల్ విద్యార్థులచే మట్టి గణపతి విగ్రహల తయారీ పోటీ పరీక్షను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ పాల్గొన్నారు . విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను పర్యవేక్షించి అభినందించారు .సులభంగా కరిగిపోయే పదార్థాలతో విగ్రహాలు తయారు చేయబడ్డాయి ఈ విగ్రహాలను పూజించిన తర్వాత నిమజ్జనం చేస్తే సులభంగా నీటిలో కరిగిపోతాయని అన్నారు . స్కూల్ స్టాప్ ,విద్యార్థులు పాల్గొన్నారు .

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రిక్కాబజార్ యువసేన శ్రీ బాల గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్ పాల్గొని మొక్కలు నాటారు .అలాగే మట్టి గణపతి విగ్రహలను పంపిణీ చేశారు . ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటం మన అందరి బాధ్యత అని పర్యావరణ పరిరక్షణ చాలా అవసరమని , ముందు తరాలకు మనం ఆహ్లాదకరమైన వాతావరణని అందించాలని సూ చించారు . ఈ కార్యక్రమంలో జ్యోతిరామ్ ,చరణ్ ,అమన్ ,ముజీఫ్ ,పవన్ సోయెబ్ , గౌతమ్ తేజ ,సాయి రోహిత్ గ్రేస్మంత్ ,ఫణీంద్ర ,వీరభద్రం , సరిత తదితరులు పాల్గొన్నారు.



# పి.సి.పి.ఎన్.డి.టి. ఆక్ట్ అడ్వైజరి కమిటి సమావేశం

- కన్వీనర్ డా. బి. కళావతి బాయి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లా వైద్యం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11 గంటలకు డి.ఎం.హెచ్.ఓ. చాంబర్ లో పి.సి.పి.ఎన్.డి.టి. ఆక్ట్ 'జిల్లా అడ్వైజరి కమిటీ ' సమావేశాన్ని ప్రోగ్రాం కన్వీనర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి కమిటీ సభ్యులను వుద్దేశించి మాట్లాడారు. సేవ్ గర్ల్ చైల్డ్" అంటే పుట్టిన బాలికలను రక్షించడం మాత్రమే కాదు ప్రతీ గర్భిణీ స్త్రీ స్వేచ్ఛగా,స్వతంత్రంగా ప్రసవం అయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకుందామని,ముఖ్యంగా ఆడపిల్ల స్వేచ్ఛగా పుట్టాలి, గౌరవంగా పెరగాలి,జ్ఞానంతో ఎదగాలి,ఆడపిల్లలేని సమాజం ఊహించలేమని,ఆడపిల్లలే జాతికి, సృష్టికి మూలకారకులు అని, జిల్లాలో అందరం కలిసి పుట్టబోయే ఆడపిల్లల శాతం తగ్గకుండా సీరియస్ గా మానిటరింగ్ చేయాలనీ,బృణహత్యలు,అబార్షన్లు, లింగ నిర్ధారణ చేస్తున్న వ్యక్తులు సంస్థలు, ఫెసిలిటీస్ పై గట్టి నిఘా పెట్టాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఏం., అంగన్వాడీ టీచర్లు,ఆశ కార్యకర్తలకు గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై పూర్తి స్థాయిలో శిక్షణ నిచ్చి అవగాహన కల్పించి అబార్షన్లు, బృణహత్యలు జరగకుండా కట్టడి చేద్దామని, ఈ విషయంలో ప్రతీ నెల మనం చేసిన కార్యక్రమాలపై సమీక్ష చేసుకుందామని,డి.పి.ఆర్.వో.ప్రత్యేక చొరవ తీసుకోని 'సేవ్ గర్ల్ చైల్డ్, బేటీ బచావో, బేటీ పడావో ' కార్యక్రమాలపై మానవీయ కథనాలను విలేకరులతో రాయించాలని,అబార్షన్లు,బృణహత్యలు లకు వ్యతిరేఖంగా విలేకరులు కలం ఝులిపించాలని కోరారు. ఆడపిల్లను రక్షించడానికి కొందరు మంచివారు గర్భిణీ స్త్రీకి ప్రసవానికి ముందు,ప్రసవం తర్వాత సహాయం అందిస్తున్నవారికి, ఆడపిల్ల పుట్టడానికి చేయూతనిస్తున్న వారిని అభినందించాలని, ఆడపిల్ల ఉంటేనే సమాజం మానవత్వంతో వుంటుందని జిల్లా వైద్యం ఆరోగ్యాశాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.లింగ ఆధారిత వివక్ష, బాలిక శిశుహత్యలు వంటి సామాజిక సమస్యలను అరికట్టి, బాలికల విద్య, ఆరోగ్యం, సమానత్వాన్ని ప్రోత్సహించే అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, 'బేటీ బచావో,బేటీ పఢావో' వంటి కార్యక్రమాల ద్వారా బాలికల సాధికారతకు కృషి చేద్దామని డి.డబ్ల్యూ.ఓ. కే. రాం గోపాల్ రెడ్డి తెలిపారు. బాలికలు పుట్టడానికి ముందే వివక్షను ఎదుర్కొంటున్నారని,పుట్టే,జీవించే,పెరిగే హక్కులు అందరితో పాటు సమాన హక్కులున్నాయని, స్కానింగ్ సెంటర్లపై, అబార్షన్లు చేస్తున్నా వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని ,గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం ప్రొహిబిషన్ ఆఫ్ సెక్స్ సెలెక్షన్ చట్టాన్ని అతిక్రమిస్తే చట్టం ప్రకారమే సెంటర్లను సీజ్ చేస్తామని ఎం.సి.హెచ్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. చందు నాయక్ తెలిపారు. డి.సి.హెచ్.ఎస్.డా.రాజశేఖర్,హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ పిడియాట్రిక్స్ డా.బి.బాబురత్నాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.వెంకటరమణ, డి.పి.ఆర్.వో.గౌస్,డి.సి.పి.వో.విష్ణువందన,డెమో సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ డైరెక్టర్ కే. శ్రీనివాస్ రావ్, జాగ్రతి స్వచ్ఛంద సేవా సంస్థ కుముదిని,హెల్త్ ఎడుకేటర్ అన్వర్,డి.ఎం. సి.సయ్యద్ సమీనా,హెల్త్ సూపర్వైజర్ నర్సయ్య, డి.ఈ.వో.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1500 మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన ఆర్యవైశ్యులు,వాసవి క్లబ్

- పర్యావరణానికి మట్టి విగ్రహాలే మేలు.



**సత్తుపల్లి ఆగస్టు26(ప్రజా జ్యోతి ):** మండల,పట్టణ ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిరాణా మర్చంట్స్ కళ్యాణమండపం అధ్యక్షులు శ్రీ గుడిమెట్ల గాంధీ, విచ్చేసి భక్తులకు గణపతి మట్టి విగ్రహాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 15 సంవత్సరాలుగా వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ మరియు ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయడమే కాకుండా ఉత్సవాలలో మట్టి విగ్రహానికి పూజలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ సంవత్సరం 1500 మట్టి విగ్రహాలని పంపిణీ చేస్తున్నట్టుగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వరరావు, నీలాద్రి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గంగిశెట్టి జగదీష్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు షరాబు శివనాథ ప్రభు, రతికంటి సత్యబాబు, ప్రసాద్, రామకృష్ణ, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ కాంగ్రెస్ లో "కీరోల్" పాత్ర పోషిస్తున్న రాయల రాము

- అందరినోట "రామన్న" మాట



**తల్లాడ, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ):** తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయల రాము తల్లాడ కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి విశేష కృషి చేస్తున్నాడు. నిత్యం తల్లాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నాడు. మండల పరిషత్, తహాశీల్దార్ తదితర కార్యాలయాలకు వచ్చే వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు. అదేవిధంగా పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా ఏదైనా కార్యక్రమం చేయాలంటే ఆర్థికంగా భారీగా ఖర్చు పెడుతున్నాడు. నిత్యం యువకులతో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొనిపోతూ తనదైన శైలిలో తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వాన్ని అందిస్తున్నాడు. ఖర్చు విషయంలో వెనకడుగు వేయకుండా నిత్యం కార్యకర్తలను ప్రోత్సాహపరుస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. ప్రతి ఒక్కరూ రామన్న అనే నినాదంతో ఆయన ప్రజలల్లోకి చొచ్చుకొని వెళ్తున్నాడు. నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా తల్లాడ పట్టణంలో భారీగా ఫ్లెక్సీలతో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తున్నాడు.

## తల్లాడలో ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ):** గొప్ప మానవతావాది, ఆదర్శమూర్తి మదర్ థెరిస్సా జయంతి వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. నారపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహదూర్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులను చేరదీసి వారిని ఆదుకున్న ఘనత మదర్ థెరిస్సాకే దక్కుతుందని తెలిపారు. ఆమె సమాజంలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు భూక్య అంజి, గౌడ సంఘం నాయకులు రావుల గోపయ్య గౌడ్, జర్నలిస్టులు దేవబత్తిని సీతారాములు, గొర్ల బాబురావు, కాంపాటి రవి, శివ, రాచబంటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో పర్యటించిన తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్





**తల్లాడ, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ సోమవారం తల్లాడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. రంగం బంజర గ్రామంలో సగుర్తి రామారావు సతీమణి అనసూర్య, తల్లాడ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి కుమారుడు రాకేష్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో ఈ రెండు కుటుంబలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, కొమ్మూరి. అప్పారావు, రామారావు, యల్లంకి. పుల్లారావు,టి. పిచ్చయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు26(ప్రజా జ్యోతి):** మదర్ తెరిసా జన్మదిన వేడుకలను పట్టణంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఐక్య మత్యానికి దారి చూపగలిగేది పవిత్రమైన ప్రేమ అంటూ, ఎందరో అనాథలకు ప్రేమ పంచిన ఆమె సేవలను కొనియాడారు. ప్రపంచ దేశాలు ఆమె జయంతిని ఘనంగా జరుపుకుంటు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, కుమారి,చల్లగుళ్ళ కృష్ణయ్య,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గఫార్ నాయకులు ఉన్నారు.